Office : 9440815774

మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

వ్యవస్థాపకులు : డి.విజయకుమార్

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APETL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక




ప్రచురణ : తిరుపతి - చిత్తూరు | సంపుటి : 02 | సంచిక : 68 | ఎడిటర్ : కే ఎల్ కృష్ణంరాజు | మంగళవారం 13 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 2



## ముగిసిన జంతర్ మంతర్ శకం

- చారిత్రక పోరాటాలకు సజీవ సాక్ష్యం
- 1993 జైల్ భరో కార్యక్రమం నుంచి 2026 నీట్ పేపర్ లీకేజీ వివాదాల వరకు ఎన్నో కీలక ప్రజా ఉద్యమాలకు జంతర్ మంతర్ వేదికైంది
- ఇప్పుడు కేంద్ర హోంశాఖ ఆదేశాలతో ప్రస్థానం ముగిసిపోయింది.

### రూ.3,222 కోట్లతో

# తిరుపతి అభివృద్ధి

- వేల కోట్ల ప్రాజెక్టులకు చంద్రబాబు శంకుస్థాపన
- మారనున్న తిరుపతి స్వరూపం
- అలిపిరి వద్ద భారీ ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మాణానికి శంకుస్థాపన
- టీటీడీ ఉద్యోగుల కోసం 418 ఎకరాల్లో నివాస లేఅవుట్ అభివృద్ధికి ఆమోదం
- భక్తుల సమాచారం కోసం 'వెంకటాద్రి యాప్'ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి
- నగరంలో రూ.242 కోట్లతో 9 మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణానికి శ్రీకారం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుపతి అభివృద్ధిలో మరో కీలక అధ్యాయం మొదలైంది. 'తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ' (తుడా) పరిధిలో సుమారు రూ.3,222 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం శ్రీకారం చుట్టారు. అమరావతి సచివాలయం నుంచి వర్చువల్ విధానంలో ఆయన ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు రూపొందించిన 'వెంకటాద్రి' యాప్‌ను కూడా సీఎం ఆవిష్కరించారు. ఈ వర్చువల్ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ ఎం. రవిచంద్ర, పాలకమండలి సభ్యులు, తిరుపతి జిల్లా కలెక్టర్, 'తుడా' అధికారులు పాల్గొన్నారు. తిరుమలపై రద్దీని తగ్గించి, భక్తులకు ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో అలిపిరి వద్ద భారీ ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

- మిగతా3లో



## ఆరు రాష్ట్రాలు.. కొత్త బాధ్యతలు

- కేంద్రం కీలక నిర్ణయం..
- ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు!
- కేరళ నుంచి తమిళనాడుకు అర్లేకర్ బదిలీ..
- కేరళ గవర్నర్‌గా ఓం ప్రకాశ్ మాథూర్
- కర్ణాటక, ఒడిశా, ఉత్తరాఖండ్, సిక్కింలకూ కొత్త నియామకాలు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, న్యూఢిల్లీ**

దేశంలోని ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ సలహా మేరకు కేరళ, తమిళనాడు, ఒడిశా, కర్ణాటక, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకు సంబంధించి గవర్నర్ల నియామకాలు, బదిలీలపై రాష్ట్రపతి భవన్ ప్రకటన విడుదల చేసింది. ఈ మార్పుల్లో భాగంగా ఇప్పటికే గవర్నర్లుగా పనిచేస్తున్న కొందరికి ఇతర రాష్ట్రాల బాధ్యతలు అప్పగించగా,

- మిగతా3లో



## బంగాళాఖాతంలో అల్పపీడనం

- దక్షిణ కోస్తా, రాయలసీమకు భారీ వర్ష సూచన
- దక్షిణ అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం
- రానున్న రోజుల్లో అల్పపీడనంగా మారే అవకాశం
- అక్టోబర్ 14 నుంచి దక్షిణ కోస్తాంధ్ర, తమిళనాడులో భారీ వర్షాలు
- రాయలసీమ, కేరళ, కర్ణాటకలోనూ విస్తారంగా వానలు కురిసే సూచన
- ఈశాన్య రుతుపవనాల రాకకు అనుకూల పరిస్థితులు

## భారత్‌లోకి చొరబడేందుకు యత్నం

- మందుపాతర పేలి లష్కరే కీలక కమాండర్ సహా నలుగురు ఉగ్రవాదులు మృతి!
- కృష్ణ ఘాటిలో మందుపాతరల పేలుడులో నలుగురు ఉగ్రవాదులు మృతి
- మృతుల్లో లష్కరే తోయిబా కమాండర్ మహమ్మద్ ఫైజాన్ ఉన్నట్లు సమాచారం
- పూంఛ్ జిల్లాలో ఎల్‌ఓసీ వెంబడి భద్రత కట్టుదిట్టం
- సత్వాల్-నాకి ప్రాంతంలోనూ పేలుడు కలకలం



## రాజ్యాంగ సంస్థలను దూషించడం దారుణం

- కాంగ్రెస్ ఓ దిశానిర్దేశం లేని పార్టీ
- సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ సహా ఇండియా కూటమి నేతలు నిరసన చేపట్టడంపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పందన
- రాజ్యాంగ సంస్థలను బహిరంగంగా దూషించడం సరికాదు
- ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉంది



### విజయవాడ వెస్ట్ బైపాస్‌పై

# ఘోర ప్రమాదం



- నలుగురు సజీవ దహనం!
- ఈవీ కారులో మంటలు చెలరేగి నలుగురి దుర్మరణం..
- మరొకరి పరిస్థితి విషమం
- రోడ్డు రెయిలింగ్‌ను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక అంచనా..
- ఘటనపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**

విజయవాడ వెస్ట్ బైపాస్‌పై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎలక్ట్రిక్ వాహనం (ఈవీ)లో మంటలు చెలరేగడంతో నలుగురు సజీవ దహనమయ్యారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. నంబూరులో జరిగిన ఓ ఫంక్షన్‌కు హాజరై తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగినట్లు సమాచారం. ఒకే కుటుంబానికి చెందినవారు సహా నలుగురు ప్రాణాలు

- మిగతా3లో




## కోర్టు పరిశీలనలో ఉన్న అంశాలపై సమావేశం నిర్వహించడం న్యాయ నైతికతకు విరుద్ధం

- కాంగ్రెస్ సీనియర్ నేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ లేఖ
- 'సుప్రీంకోర్టుకు ఆ విషయంలో ఎలాంటి అధికారాల్లేవ్'
- "న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి చర్చించడం అనుచితం
- అలాగే, ఆయా అంశాలపై కోర్టులో భౌతికంగా లేదా ఆన్‌లైన్ ద్వారా పిటిషన్ దాఖలు చేయాలి

### మేయర్, మున్సిపల్ పీఠాల

# రిజర్వేషన్లు ఖరారు!

- ఏపీలో స్థానిక సమరం
- 17 కార్పొరేషన్లు.. 106 మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ప్రకటించిన ప్రభుత్వం
- మేయర్ స్థానాల్లో బీసీలకు 5, ఎస్సీలకు 2, ఎస్టీకి ఒకటి.. జనరల్ మహిళలకు 5
- మున్సిపల్ అధ్యక్ష పీఠాల్లో బీసీలకు 36, ఎస్సీలకు 14
- ఎన్నికల షెడ్యూల్‌పై ఉత్కంఠ




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల సమరానికి రంగం సిద్ధమవుతోంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో మేయర్, చైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 17 మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ స్థానాలతో పాటు 106 మున్సిపాలిటీల అధ్యక్ష పీఠాలకు రిజర్వేషన్లు ప్రకటించింది. పురపోరుకు సంబంధించి షెడ్యూల్, నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఈ కేటాయింపులు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. ఏ పట్టణంలో ఏ సామాజిక వర్గానికి అవకాశం దక్కిందనే అంశంపై ఆశావహులు, రాజకీయ పార్టీలు లెక్కలు వేసుకుంటున్నాయి. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ స్థానాలకు ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసింది. బీసీలకు ఐదు స్థానాలు కేటాయించగా, ఎస్సీలకు రెండు, ఎస్టీకి ఒక స్థానం దక్కింది. జనరల్ మహిళలకు ఐదు స్థానాలు

- మిగతా3లో

## ఆసుపత్రుల బిల్లులపై కేంద్రం సీరియస్

- వైద్య సేవల్లో పారదర్శకత పెంచేందుకు కేంద్రం కీలక నిర్ణయం
- ఆసుపత్రుల్లో చికిత్స చార్జీలను స్పష్టంగా ప్రదర్శించాలని రాష్ట్రాలకు ఆదేశం
- రోగులు ముందే ఖర్చుపై అంచనా వేసుకునేందుకు ఈ నిర్ణయం దోహదం
- క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం ప్రకారం ఈ నిబంధనలు అమలు చేయాలని సూచన
- విదేశీ రోగులకు అందించే ప్యాకేజీ రేట్లను కూడా ప్రదర్శించాలని విజ్ఞప్తి



చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APETL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



## ఘనంగా వైసీపీ ఇన్‌చార్జి
# కృపా లక్ష్మి జన్మదిన వేడుకలు



**గంగాధర నెల్లూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్12:**
గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కృపాలక్ష్మి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కృపా లక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు, పారిశ్రామికవేత్త ఎం.ఆర్. మునిరత్నం రెడ్డి, గుణశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ హరిబాబు, యువ నాయకుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి దేవిగా
# ఆరిమాని గంగమ్మ దర్శనం



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:**
ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు పాయకట్టులో వెలసిన శ్రీ ఆరిమాని గంగమ్మ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గణపతి హోమం, అమ్మవారికి అభిషేకం, అర్చన, హోమం, మహా మంగళహారతి నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదానం, హరికథ, చెక్కభజన, రాత్రి వీధి నాటకం ఏర్పాటు చేసినట్లు ఆలయ చైర్మన్ జలంధర్ నాయుడు తెలిపారు. గ్రామోత్సవానికి పిల్లారికుప్పం, మూలూరు, ఎల్లంపల్లి, కనికాపురం గ్రామాల భక్తులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ చైర్మన్ నిరంజన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, వాసు రెడ్డి, కాపు సంఘ నాయకుడు సిద్ధయ్య శెట్టి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ ఇన్‌చార్జి
# కృపా లక్ష్మి జన్మదిన వేడుకలు



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:**
గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కృపా లక్ష్మి జన్మదిన వేడుకలను ఎస్ఆర్ పురం మండలంలో పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు గురువారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారెడ్డి మాట్లాడుతూ, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి పంచాయతీలో అభ్యర్థులను నిలబెట్టి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. పార్టీ అధిష్ఠానం ఎవరికి టికెట్ కేటాయించినా, అందరూ ఐక్యంగా పనిచేసి వారి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మణి, జనార్ధన్, రాజన్, దిలీప్ రెడ్డి, వరదయ్య, హరిప్రసాద్ రెడ్డి, ముత్తు మణి తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల పునర్విభజనలో అశాస్త్రీయ విధానం!

- భౌగోళిక పరిస్థితులను పట్టించుకోలేదు
- మున్సిపల్ కమిషనర్‌కు వైఎస్సార్‌సీపీ నాయకుల వినతి

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 12:**



శ్రీకాళహస్తి పట్టణంలోని 35 వార్డులను 44 వార్డులుగా పెంచుతూ చేపట్టిన పునర్విభజనలో భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా వార్డులను విభజించారని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. వార్డుల పునర్విభజనలోని లోపాలను సరిదిద్దాలని కోరుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు నేతృత్వంలో మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు మున్సి పల్ కమిషనర్ కె.వి. కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ.. మొదటి వార్డు పరిధిలోని వి.మం.పల్లి, కేమంపల్లి, జైహింద్‌పురం ప్రాంతాల్లో సుమారు 1,694 ఓట్లు ఉన్నాయని తెలిపారు. నిర్దేశిత ఓటర్ల పరి మితి సుమారు 1,650 కాగా, అదనపు ఓటర్లను సమీపంలోని రెండో వార్డులో కలపకుం డా, దూరంగా ఉన్న 42వ వార్డులోని బి.పి. అగ్రహారంలో చేర్చడం సమంజసం కాదన్నారు. అలాగే కొండ అవతల ఉన్న కైలాసగిరి కాలనీని తుఫాన్ సెంటర్‌తో అనుసంధానం చేయడం, మద్రాసు రోడ్డులోని తంగిడిపాలెంను పిచ్చాటూరు రోడ్డులోని రాజీవ్‌నగర్‌తో కలిపి ఒకే వార్డుగా ఏర్పాటు చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక భౌగోళిక పరిస్థితులు, ప్రజల సౌకర్యాలను పరిగణనలోకి తీసుకోకుండా వార్డుల విభజన చేపట్టడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, నాయకులు లేవనెత్తిన అభ్యంతరాలను ఇప్పటికే లిఖితపూర్వకంగా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. వాటిని పరిశీలించి వార్డుల పునర్విభజనను పునఃపరిశీలించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా న్యాయబద్ధంగా వార్డుల విభజన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఆర్కాట ముత్తు, మహబూబ్ బాషా,కంట ఉదయ్ కుమార్, పసల సుమతి, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్ర రాజు, శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్, మునికృష్ణారెడ్డి,గోర తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ కోశాధికారి లక్ష్మీరెడ్డికి ఘన సన్మానం

**హిందూపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:**



హిందూపురం ప్రెస్‌క్లబ్ కోశాధికారిగా ఎన్నికైన లక్ష్మీరెడ్డిని వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని పాల్గొని లక్ష్మీరెడ్డికి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, జిల్లా అధికార ప్రతినిధి శివశంకర్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి లోకేష్ వాల్మీకి, జిల్లా రజక సంఘం అధ్యక్షుడు రమేష్, వీరారెడ్డి, రంగప్ప, బండి రాము, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురంలో శ్రీ అభయ వినాయక
## దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



**హిందూపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:**
హిందూపురంలో శ్రీ అభయ వినాయక దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అక్టోబర్ 11 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు జి.సి.ఎస్. రాకేష్, ఎం.వి. చరణ్ తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు, భక్తుల కోరికలర్పణ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేక రోజుల్లో హోమాలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 20న దేవి నిమజ్జనంతో ఉత్సవాలు ముగియనున్నాయి. పట్టణ ప్రజలు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల రాము, బంగారు చంద్ర, వెంకటరమణప్ప, ఆకుల సూరి, రాఘవేంద్ర, గణేష్ కుమార్, ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా నూతన ఎండీకి ఘన స్వాగతం



**హిందూపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:**
ఆంధ్రప్రదేశ్ మెప్మా నూతన మేనేజింగ్ డైరెక్టర్ గుడిస బాలకృష్ణను మెప్మా ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. గంగులయ్య, ఇతర నాయకులు సోమవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి ఇండోర్ మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన ఎండీకి శుభాకాంక్షలు తెలిపి, మెప్మా ఉద్యోగుల సంక్షేమం, మహిళా సంఘాల అభివృద్ధి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఆయన నాయకత్వం దోహదపడుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త నాయకత్వంలో మెప్మా మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

# హిందూపురంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 47వ శాఖ ప్రారంభం

**హిందూపురం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:**



హిందూపురం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ సమీపంలో సాగర్ రెసిడెన్సీ భవనంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 47వ శాఖను సోమవారం ఘనంగా ప్రారంభించారు. మున్సిపల్ కమి షనర్ వి. మల్లికార్జున, రీజినల్ మేనేజర్ జి.వి. రమణారావు జ్యోతి ప్రజ్వలన చేసి శాఖను ప్రారంభించారు. అంతకుముందు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ ఖాతాదారులకు మరింత చేరువగా బ్యాంకింగ్ సేవలు అందించేందుకు హిందూపురంలో నూతన శాఖను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జన్‌ధన్ ఖాతాలు, పంట రుణాలు, బంగారు రుణాలు, విద్యా రుణాలు తదితర సేవ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ మీనాక్షి, అసిస్టెంట్ మేనేజర్ కేశవ కోరారు. ఈ కార్యక్రమంలో సరస్వతి వెంకటేశులు, న్యాయవాదులు శ్రీనివాసరెడ్డి, కరణం శ్రీనివాసులు, బ్యాంకు ఇంజనీర్ చంద్రశేఖర్, ఖాతాదారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఐశ్వర్య మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠ

**అమ్మవారి ఆశీస్సులతో పలమనేరు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి: ఎమ్మెల్యే అమరనాథరెడ్డి**



**పలమనేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:**
పలమనేరు మున్సిపల్ పరిధిలోని బోరెడ్డిపల్లి కాలనీ గాయత్రీ దేవి ఆలయంలో ఐశ్వర్య మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమరనాథరెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో పలమనేరు ప్రజలు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేసి శాలు వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# పుత్తూరులో కృపా లక్ష్మి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన వెదురుకుప్పం వైఎస్ఆర్సిపి నాయకులు**

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:**



వైఎస్ఆర్సిపి జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కృపాలక్ష్మి జన్మదిన వేడుకలు పుత్తూరులోని ఆమె స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెదురుకుప్పం మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు ఆమెను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కృపాలక్ష్మి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమెకు అభినందనలు తెలియజేసి వేడుకల్లో భాగస్వాములయ్యారు.

# శ్రీజ్ఞానప్రసూనాంబికా అమ్మవారికి బంగారు గాజుల విరాళం

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 12:**



శ్రీకాళహస్తి శ్రీజ్ఞానప్రసూనాంబికా దేవి అమ్మవారికి భక్తురాలు ప్రమీలా బాయి తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం బంగారు గాజులను భక్తిశ్రద్ధలతో విరాళంగా అందజేశారు. సుమారు రూ.3.73 లక్షల విలువైన బంగారు గాజులను ఆలయ అధికారులకు అందించారు. ఈ విరాళాన్ని ఆలయ అధికారులు, వేదపండితులు స్వీకరించి దాతకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమెకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురు దక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం అందించారు. స్వామివారి, అమ్మవారి జ్ఞాపికతో పాటు తీర్థప్రసాదాలను దాతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రోటోకాల్ ఏఈవో లోకేష్ బాబు, ఏఐవో హేమమాలిని, దాతల విభాగం ఇన్‌ఛార్జి ఎం. నాగయ్య, అకౌంటెంట్ యుగంధర్, అప్రైజర్ బాలాజీ పాల్గొన్నారు.

# పూడి గిరిజనులకు న్యాయం చేయాలి

**భూములు స్వాధీనం చేయకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేపడతాం**




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 12:**
శ్రీకాళహస్తి పూర్వీకుల నుంచి వారసత్వంగా సాగు చేసుకుంటున్న భూములను తమకు స్వాధీనం చేసి, పూడి గిరిజనులకు న్యాయం చేయాలని ఏపీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరినాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏకలవ్య ఎరుకుల సంక్షేమ సంఘం, ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పూడి గిరిజనులు సోమవారం తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు హరినాథ్ ముఖ్య అతిథిగా హాజరై మద్దతు తెలిపారు. కేవీపీఎస్ నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ పూడి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 143 నుంచి 150 వరకు ఉన్న 2.79 ఎకరాల భూములను గిరిజనులు తమ పూర్వీకుల కాలం నుంచి సాగు చేసుకుంటున్నారని తెలిపారు. అయితే గ్రామానికి చెందిన కొందరు అగ్రకులస్తులు ఆ భూముల్లోకి గిరిజనులను వెళ్లనీయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎదిరిస్తే దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టగా, స్పందించిన ఆర్డీవో గిరిజనులకు భూములు స్వాధీనం చేయాలని తొట్టంబేడు తహశీల్దార్‌ను ఆదేశించినట్లు గుర్తుచేశారు. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు భూములను స్వాధీనం చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హరినాథ్ హెచ్చరించారు.

# సొప్పనీకుంటలో టీడీపీకి తిరిగి చేరికలు

- వైసీపీని వీడి పసుపు కండువా కప్పుకున్న పలువురు..
- స్వాగతం పలికిన పిఎంకె ఉడా చైర్మన్ డా.బీఆర్ సురేష్‌బాబు స్వాగతం





**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్,అక్టోబర్ 12:**
కుప్పం నియోజకవర్గంలోని అడవిబుదుగూరు గ్రామ పంచాయతీ పరిధి సొప్పనీకుంటలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో తిరిగి చేరారు. వైసీపీని వీడి టీడీపీ కండువా కప్పుకున్న వారికి పీకేఎం ఉడా చైర్మన్ డా.బీఆర్ సురేష్‌బాబు స్వాగతం పలికారు. టీడీపీ సిద్ధాంతాలు, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నమ్మకంతో పలువురు తిరిగి పార్టీలో చేరడం సంతోషకరమని ఆయన పేర్కొ న్నారు. గ్రామంలో పార్టీ మరింత బలోపేతం కావడానికి నాయకులు, కార్యకర్తలు సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరం తరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీలో తిరిగి చేరిన వారికి అభినందనలు తెలిపారు.

# సీఎంఆర్‌ఎఫ్‌తో ఐదు కుటుంబాలకు ఆర్థిక చేయూత

- చెక్కునత్తం పంచాయతీలో సుమారు రూ.4 లక్షల విలువైన చెక్కుల పంపిణీ



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:**
కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీకి చెందిన ఐదు కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) ద్వారా సుమారు రూ.4 లక్షల ఆర్థికసాయం అందించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సాయం కష్టకాలంలో తమకు కొంత ఊరటనిస్తుందని బాధిత కుటుంబాలు పేర్కొంటూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రాజగోపాల్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, స్థానిక సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చదవండి.. చదివించండి
చిత్తూరు ఎక్స్‌ప్రెస్

# ఏపీలో స్థానిక సమరం..

-మొదటిపేజీ తరువాయి

కేటాయించారు. మరో నాలుగు స్థానాలను అన్‌రిజర్వ్‌డ్‌గా ప్రకటించారు. ఈ కేటాయింపులతో ప్రధాన నగరాల్లో మేయర్ అభ్యర్థుల ఎంపికపై రాజకీయ పార్టీల్లో కసరత్తు మొదలుకానుంది. రిజర్వేషన్లకు అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేయడం, స్థానికంగా బలమైన నాయకులకు అవకాశాలు కల్పించడం పార్టీలకు కీలకంగా మారనుంది.

### కార్పొరేషన్ల వారీగా మేయర్ రిజర్వేషన్లు

ప్రభుత్వం ప్రకటించిన వివరాల ప్రకారం కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి.

ఎస్టీ: మంగళగిరి--తాడేపల్లి.

ఎస్సీ: రాజమహేంద్రవరం, కర్నూలు.

బీసీ మహిళ: మచిలీపట్నం, కాకినాడ.

బీసీ జనరల్: ఏలూరు, అనంతపురం, చిత్తూరు.

జనరల్ మహిళ: విజయనగరం, శ్రీకాకుళం, గుంటూరు, కడప, విశాఖపట్నం.

అన్‌రిజర్వ్‌డ్: తిరుపతి, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు.

ఈ రిజర్వేషన్ల ప్రకారం విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు వంటి ప్రధాన నగరాల్లో మేయర్ స్థానాలపై రాజకీయ పార్టీల దృష్టి మరింత పెరగనుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన స్థానాల్లో ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులు అవకాశాల కోసం ప్రయత్నించనున్నారు.

### 106 మున్సిపల్ పీఠాల్లో బీసీలకు 36

మున్సిపాలిటీల అధ్యక్ష స్థానాల రిజర్వేషన్లను కూడా ప్రభుత్వం ఖరారు చేసింది. మొత్తం 106 స్థానాల్లో ఎస్టీలకు మూడు, ఎస్సీలకు 14, బీసీలకు 36, జనరల్ కేటగిరీకి 53 స్థానాలు కేటాయించారు. మహిళలకు ప్రాధాన్యం కల్పించేలా ఆయా వర్గాల్లో ప్రత్యేక కేటాయింపులు చేశారు. ఎస్టీలకు కేటాయించిన మూడు స్థానాల్లో ఒకటి ఎస్టీ మహిళకు దక్కింది. ఎస్సీలకు కేటాయించిన 14 స్థానాల్లో ఏడు ఎస్సీ మహిళలకు, మిగిలిన ఏడు ఎస్సీ కేటగిరీకి కేటాయించారు. బీసీలకు కేటాయించిన 36 స్థానాల్లో 18 బీసీ మహిళలకు, మరో 18 బీసీ కేటగిరీకి దక్కాయి. జనరల్ కేటగిరీలో 26 స్థానాలు, జనరల్ మహిళలకు 27 స్థానాలు కేటాయించారు. మొత్తంగా మహిళలకు అన్ని వర్గాల్లోనూ ప్రాతినిధ్యం కల్పించేలా రిజర్వేషన్లు ఖరారు చేశారు.

### జనరల్ స్థానాల్లో ఆశావహుల హడావుడి

జనరల్ కేటగిరీకి కేటాయించిన మున్సిపాలిటీల్లో పోటీ చేసేందుకు ఆశావహులు సిద్ధమవుతున్నారు. తణుకు, తెనాలి, గురజాల, తాడేపల్లిగూడెం, అమలాపురం, ఎమ్మిగనూరు, కావలి, ప్రొద్దుటూరు, నందిగామ, కందుకూరు, మండపేట, దాచేపల్లి, నగరి, చీమకుర్తి, రాయదుర్గం, గిద్దలూరు, వినుకొండ, గొల్లప్రోలు, అద్దంకి, పెద్దాపురం, ధర్మవరం, బద్వేలు, దర్శి, మార్కాపురం, మైదుకూరు, నరసరావుపేట మున్సిపాలిటీలను జనరల్ కేటగిరీకి కేటాయించినట్లు అందిన వివరాలు పేర్కొంటున్నాయి. ఈ స్థానాల్లో పార్టీ టికెట్ల కోసం పోటీ పెరిగే అవకాశం ఉంది. స్థానికంగా ప్రజాదరణ, పార్టీతో అనుబంధం, గత ఎన్నికల్లో సాధించిన ఫలితాలు అభ్యర్థుల ఎంపికలో కీలకంగా మారనున్నాయి.

### జనరల్ మహిళలకు కేటాయించిన మున్సిపాలిటీలు

మహిళలకు కేటాయించిన జనరల్ స్థానాల్లో కనిగిరి, కమలాపురం, కొవ్వూరు, వెంకటగిరి ఉన్నాయి. అలాగే బుచ్చిరెడ్డిపాలెం, ఎలమంచిలి, కల్యాణదుర్గం, ఆత్మకూరు, నరసాపురం, పలాస, పెడన, పలమనేరు, జమ్మలమడుగు, ఆకివీడు, పొన్నూరు, భీమవరం, చిలకలూరిపేట, జగ్గయ్యపేట, ఆమదాలవలస, మాచర్ల మున్సిపాలిటీలను కూడా జనరల్ మహిళా కేటగిరీకి కేటాయించినట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి. ఈ కేటాయింపులతో మహిళా నాయకులకు స్థానిక రాజకీయాల్లో కీలక అవకాశాలు లభించనున్నాయి. వివిధ పార్టీల్లో మహిళా అభ్యర్థుల ఎంపికపై చర్చలు ఊపందుకునే అవకాశం ఉంది.

### ఎస్టీ, ఎస్సీ స్థానాలపై ప్రత్యేక దృష్టి

ఎస్టీ కేటగిరీలో కర్నూలు జిల్లా ఆత్మకూరు, ఆలూరు మున్సిపాలిటీలను కేటాయించినట్లు వివరాలు పేర్కొంటున్నాయి. గూడూరు మున్సిపాలిటీని ఎస్టీ మహిళకు కేటాయించినట్లు సమాచారం. ఎస్సీ కేటగిరీలో ఉయ్యూరు, సామర్లకోట, పిఠాపురం, నూజివీడు, కుప్పం, పొదిలి, బాపట్ల ఉన్నాయి. ఎస్సీ మహిళా కేటగిరీలో చింతలపూడి, సూళ్లూరుపేట, కొండపల్లి, నిడదవోలు, ఏలేశ్వరం, గుత్తి, చీరాల మున్సిపాలిటీలను కేటాయించినట్లు అందిన జాబితా పేర్కొంటోంది. ఈ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో రాజకీయ పార్టీలు స్థానిక సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది.

### బీసీ స్థానాల్లో పోటీకి సిద్ధమవుతున్న నాయకులు

బీసీ కేటగిరీకి కేటాయించిన మున్సిపాలిటీల్లో పిడుగురాళ్ల, పుత్తూరు, బేతంచర్ల, రామచంద్రాపురం, సత్తెనపల్లి, శ్రీకాళహస్తి, మదనపల్లె, తాడిపత్రి ఉన్నాయి. తిరువూరు, నంద్యాల, హిందూపురం, మడకశిర, నెల్లిమర్ల, పుట్టపర్తి, పెనుకొండ, రాయచోటి, తాడిగడప, బి.కొత్తకోట కూడా ఈ కేటగిరీలో ఉన్నట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి. బీసీ మహిళా కేటగిరీలో పాలకొండ, తుని, పాలకొల్లు, కదిరి, పుంగనూరు, రాజంపేట, గుడివాడ, రాజాం, గుంతకల్లు ఉన్నాయి. వీటితో పాటు నందికొట్కూరు, ముమ్మిడివరం, ఆళ్లగడ్డ, సాలూరు, ఇచ్ఛాపురం, నర్సీపట్నం, ఎర్రగుంట్ల, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలను కూడా బీసీ మహిళా కేటగిరీకి కేటాయించినట్లు సమాచారం.

బీసీలకు మొత్తం 36 అధ్యక్ష స్థానాలు దక్కడంతో ఈ వర్గానికి చెందిన నాయకులు ఎన్నికల్లో తమ బలాన్ని నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ టికెట్ల కోసం పోటీ పెరగడంతో పాటు స్థానికంగా రాజకీయ సమీకరణాలు మారే అవకాశముంది.

### నోటిఫికేషన్‌పై ఉత్కంఠ

రిజర్వేషన్లు ఖరారు కావడంతో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై ఆసక్తి పెరిగింది. ఎన్నికల షెడ్యూల్, నామినేషన్ల స్వీకరణ, ప్రచార గడువు, పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలపై స్పష్టత కోసం రాజకీయ పార్టీలు, ఆశావహులు ఎదురుచూస్తున్నారు. రిజర్వేషన్లకు అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేయడం, వార్డులవారీగా బలాబలాలను అంచనా వేయడం, స్థానిక సమస్యల ఆధారంగా ప్రచార వ్యూహాలను సిద్ధం చేయడం వంటి పనుల్లో పార్టీలు నిమగ్నమయ్యే అవకాశం ఉంది.

### స్థానిక రాజకీయాల్లో కీలక మార్పులకు అవకాశం

మున్సిపల్ ఎన్నికలు పట్టణ ప్రాంతాల్లో రాజకీయ పార్టీలకు కీలకం. తాగునీరు, పారిశుద్ధ్యం, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పట్టణాభివృద్ధి వంటి స్థానిక సమస్యలు ఈ ఎన్నికల్లో ప్రధాన అంశాలుగా మారనున్నాయి. రిజర్వేషన్ల ఖరారుతో ఆయా సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు ప్రాతినిధ్యం దక్కే అవకాశాలు స్పష్టమయ్యాయి. ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ల ఆధారంగా తదుపరి ఎన్నికల ప్రక్రియ కొనసాగనుంది. తుది నోటిఫికేషన్, అధికారిక జాబితా విడుదలైన తర్వాత మున్సిపాలిటీల వారీగా అభ్యర్థుల ఎంపికపై మరింత స్పష్టత రానుంది. రిజర్వేషన్ల ప్రకటనతో ఏపీలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఏ పార్టీ ఎన్ని స్థానాలను కైవసం చేసుకుంటుంది? ఎవరికి టికెట్లు దక్కుతాయి? ఏ సామాజిక వర్గం నుంచి ఎవరెవరు బరిలోకి దిగుతారు? అన్న అంశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ జోరందుకోనుంది.

# విజయవాడ వెస్ట్ బైపాస్‌పై ఘోర ప్రమాదం

-మొదటిపేజీ తరువాయి

కోల్పోవడంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

### రెయిలింగ్‌ను ఢీకొని.. కారులో మంటలు

ప్రాథమిక సమాచారం ప్రకారం.. వెస్ట్ బైపాస్‌పై ప్రయాణిస్తున్న ఎలక్ట్రిక్ కారు రోడ్డు పక్కనున్న రెయిలింగ్‌ను ఢీకొట్టినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో కారులో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. మంటలు వేగంగా వ్యాపించడంతో అందులో ప్రయాణిస్తున్నవారు బయటపడేందుకు అవకాశం లేకపోయినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. అయితే ప్రమాదానికి కచ్చితమైన కారణాలు, మంటలు చెలరేగడానికి దారితీసిన పరిస్థితులపై అధికారిక విచారణ పూర్తికావాల్సి ఉంది. వాహనం రెయిలింగ్‌ను ఢీకొట్టిన తీరు, ప్రమాదం జరిగిన సమయంలోని పరిస్థితులు, అగ్నిప్రమాదానికి గల కారణాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

### మృతులు వీరే..

ఈ ప్రమాదంలో నున్నకు చెందిన కొమ్మారెడ్డి రాందేవ్ (39), ఆయన తల్లి కొమ్మారెడ్డి అరుణ (56), కొమ్మారెడ్డి మహాత్ర (1), నంబూరుకు చెందిన తిగురు విజయ (48) మృతి చెందినట్లు గుర్తించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. నంబూరులో జరిగిన ఓ ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ప్రమాద వార్త తెలియగానే మృతుల బంధువులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. తమవారు విగతజీవులుగా మారడంతో వారు



కన్నీరుమున్నీరుగా విలపించారు. వారి ఆర్తనాదాలతో ఆ ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది.

### ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

విజయవాడ వెస్ట్ బైపాస్‌పై ఎలక్ట్రిక్ కారులో మంటలు చెలరేగి నలుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదం ఎలా జరిగిందనే అంశంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రోడ్డు రెయిలింగ్‌ను కారు ఢీకొట్టడంతో మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా గుర్తించిన విషయాన్ని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

### నారా లోకేశ్ సంతాపం

ఈ దుర్ఘటనపై మంత్రి నారా లోకేశ్ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విజయవాడ వెస్ట్ బైపాస్‌పై జరిగిన ప్రమా దంలో నలుగురు మృతి చెందడం తనను తీవ్రంగా కలచివే సిందని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మృతులకు నివాళులర్పి స్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: హోంమంత్రి అనిత

విజయవాడ వెస్ట్ బైపాస్ ప్రమాదంపై హోంమంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నలుగురు మృతి చెందడం బాధాకరమని పేర్కొంటూ మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

### ప్రమాదంపై దర్యాప్తు

ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి, వాహనం అదుపుతప్పడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కారు రెయిలింగ్‌ను ఢీకొన్న తీరు, మంటలు వ్యాపించిన పరిస్థితులు, ఇతర సాంకేతిక అంశాలను పరిశీలించాల్సి ఉంది. ప్రమాదానికి సంబంధించి దర్యాప్తు పూర్తయిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

ఒకే ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోవడం విజయవాడ పరిసర ప్రాంతాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. క్షణాల్లో జరిగిన ఈ ఘోర ఘటనతో బాధిత కుటుంబాలు శోకసంద్రంలో మునిగిపోయాయి. గాయపడిన వ్యక్తి ప్రాణాలతో బయటపడాలని బంధువులు ఆశిస్తున్నారు.

## ‘అమరావతి నుంచి చెత్త వరకూ అంతా దోపిడీనే’

తాడేపల్లి: అమరావతి మొదలుకొని చెత్త వరకూ చంద్రబాబు ప్రభుత్వంలో అంతా దోపిడీనే జరుగుతుందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి విమర్శించారు. చెత్తలోనూ రూ. 1200 కోట్లకుపైగా దోపిడీకి కూటమి ప్రభుత్వం స్కెచ్ వేసిందని మండిపడ్డారు. చెత్తను కూడా వదలకుంటా దోచుకుంటున్న చెత్త ప్రభుత్వమని ధ్వజమెత్తారు. లెగసీ వేస్ట్ పేరుతో భారీ కుంభకోణానికి తెరలేపారంటూ మండిపడ్డారు చంద్రశేఖర్‌రెడ్డి. టన్ను చెత్త ప్రాసిసింగ్‌కు రూ. 800 చొప్పున బిల్లులు కడుతున్నారన్నారు.

‘చెత్త పరిమాణాన్ని అమాంతం పెంచి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు సమర్పించిన అఫిడవిట్లలోనే భారీ వ్యత్యాసాలు. మొదట 85 లక్షల టన్నుల చెత్త ఉందన్న ప్రభుత్వం.. ఇప్పుడు 1.62 కోట్ల టన్నులకు లెక్కలు పెంచింది. ఐదు నెలల వ్యవధిలో చెత్త పరిమాణం దాదాపు రెట్టింపు ఎలా అయింది?, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణ చెప్పిన లెక్కలకే పొంతన లేదు. చీఫ్ సెక్రటరీ సంతకాలతో సమర్పించిన అఫిడవిట్లలో పరస్పర విరుద్ధమైన లెక్కలు చెబుతున్నారు. ఇప్పటికే తొలగించామని చెప్పిన చెత్తను మళ్లీ లెక్కల్లో చూపించి బిల్లులు పెడుతున్నారు. కడపలో 1.08 లక్షల టన్నుల చెత్తను 8.41 లక్షల టన్నులకు పెంచినట్లు ఆరోపణలున్నాయి. అనంతపురంలో పూర్తిగా తొలగించామన్న 3.32 లక్షల టన్నుల చెత్త.. మళ్లీ 7.10 లక్షల టన్నులుగా ఎలా మారింది? తిరుపతిలో 2.04 లక్షల టన్నుల చెత్తను తొలగించామని చెప్పి.. మళ్లీ 7.42 లక్షల టన్నులకు లెక్కలు పెంచారు, ప్రొద్దుటూరులో 57 వేల టన్నుల నుంచి 4.04 లక్షల టన్నులకు చెత్త లెక్కలు పెంచారు. కుప్పంలో 2,555 టన్నుల చెత్తను తొలగించామని చెప్పి.. మళ్లీ 35 వేల టన్నులుగా చూపించారు. చెత్త లెక్కల్లో భారీ తేడాలపై చంద్రబాబు, నారాయణ సమాధానం చెప్పాలి. చెత్త తొలగించకుండానే తొలగించినట్లు తప్పుడు బిల్లులు సృష్టిస్తున్నారు. పరిపాలనా అనుమతులు లేకుండానే చెత్త టెండర్లు ఎలా అప్పగించారు?, జైపూర్‌లో ప్రైవేట్ భవనంలో రహస్య సమావేశాలు నిర్వహించి చెత్త కాంట్రాక్టులు ఖరారు చేశారు. ఇతర కాంట్రాక్టర్లను విజిలెన్స్ విచారణల పేరుతో బెదిరించి టెండర్లకు దూరం చేశారు. అక్టోబర్ 2, 2025 నాటికి చెత్త తొలగిస్తామని చెప్పిన హామీ ఏమైంది?, చెత్తను ప్రాసెస్ చేయకుండా డంపింగ్ యార్డుల్లో తగలబెడుతున్నారు.

వందకు పైగా పట్టణ స్థానిక సంస్థల పరిధిలో చెత్తను తగలబెడుతున్నట్లు ఫొటోలు, వీడియోలు ఉన్నాయి. చెత్తను తగలబెట్టి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతోంది కూటమి ప్రభుత్వం. చెత్త కుంభకోణానికి సంబంధించిన ఆధారాలను ఎన్జీటీకి సమర్పిస్తాం. లెగసీ వేస్ట్ తొలగింపు ప్రక్రియను 2021లోనే ప్రారంభించిన ఘనత వైఎస్ జగన్ ప్రభుత్వానిది. వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన క్లాప్(జూబ్రా) కార్యక్రమంతోనే పారిశుద్ధ్య రంగంలో సంస్కరణలు. వైఎస్సార్‌సీపీ హయాంలోనే 41 లక్షల టన్నులకు పైగా లెగసీ వేస్ట్ తొలగించినట్లు కూటమి ప్రభుత్వ తొలి అఫిడవిట్‌లోనే వెల్లడించింది. వైఎస్ జగన్ చేసిన పనులను తమ ఖాతాలో వేసుకుని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు. వైఎస్సార్‌సీపీ చేసిన పారిశుద్ధ్య సంస్కరణలను కప్పిపుచ్చి చెత్త పేరుతో చంద్రబాబు రాజకీయాలు. రూ.600 కోట్లతో 107 చెత్త ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటులోనూ కమీషన్ల దందా జరుగుతోంది. చెత్త పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. చెత్త కుంభకోణంపై స్వతంత్ర విచారణ జరిపించి వాస్తవాలను బయటపెట్టాలి’ అని డిమాండ్ చేశారు.

## ఆరు రాష్ట్రాలు.. కొత్త బాధ్యతలు

-మొదటిపేజీ తరువాయి

మరికొందరికి తొలిసారిగా గవర్నర్ పదవులు కేటాయించారు. తాజా నిర్ణయం ప్రకారం సిక్కిం గవర్నర్‌గా ఉన్న ఓం ప్రకాశ్ మాథుర్‌ను కేరళ గవర్నర్‌గా నియమించారు. కేరళ గవర్నర్‌గా ఉన్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు తమిళనాడు బాధ్యతలు అప్పగించారు. ఝార్ఖండ్‌కు చెందిన సీనియర్ నాయకుడు బ్రజ్ మోహన్ రామ్‌ను ఒడిశా గవర్నర్‌గా నియమించారు. డాక్టర్ సుధా యాదవ్‌కు కర్ణాటక గవర్నర్ బాధ్యతలు అప్పగించగా, డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్‌ను ఉత్తరాఖండ్ గవర్నర్‌గా నియమించారు. దుష్యంత్ గౌతమ్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

### కేరళ నుంచి తమిళనాడుకు అర్లేకర్

గవర్నర్ల నియామకాల్లో ప్రధాన మార్పుగా కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను తమిళనాడుకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో సిక్కిం గవర్నర్‌గా పనిచేస్తున్న ఓం ప్రకాశ్ మాథుర్‌ను కేరళకు నియమించారు. దీంతో కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో గవర్నర్ల బాధ్యతల్లో మార్పులు చోటుచేసుకున్నాయి.

### కొత్తగా నలుగురికి అవకాశం

ఒడిశా, కర్ణాటక, ఉత్తరాఖండ్, సిక్కిం రాష్ట్రాలకు బ్రజ్ మోహన్ రామ్, డాక్టర్ సుధా యాదవ్, డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్, దుష్యంత్ గౌతమ్‌లను నియమించారు. ఈ నియామకాలతో ఆయా రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవులకు కొత్త వ్యక్తులు బాధ్యతలు చేపట్టనున్నారు. గవర్నర్లు రాష్ట్రాల్లో రాజ్యాంగ పరిరక్షణ, శాసనసభ సమావేశాలకు సంబంధించిన రాజ్యాంగపరమైన విధులు, ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన సందర్భోచిత బాధ్యతలు నిర్వహిస్తారు.

### బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే అమలు

రాష్ట్రపతి భవన్ ప్రకటన ప్రకారం ఈ నియామకాలు సంబంధిత వ్యక్తులు తమ కొత్త పదవుల బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. కొత్త గవర్నర్లు బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయా రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధమైన విధులను నిర్వహించనున్నారు. ఆరు రాష్ట్రాలకు సంబంధించి చేపట్టిన ఈ నియామకాలు, బదిలీలు దేశవ్యాప్తంగా రాజకీయ, పరిపాలనా వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### కొత్త గవర్నర్ల జాబితా

కేరళ -- ఓం ప్రకాశ్ మాథూర్

తమిళనాడు -- రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్

ఒడిశా -- బ్రజ్ మోహన్ రామ్

కర్ణాటక -- డాక్టర్ సుధా యాదవ్

ఉత్తరాఖండ్ -- డాక్టర్ ధల్‌సింగ్ బిసెన్

సిక్కిం -- దుష్యంత్ గౌతమ్

## మారనున్న తిరుపతి స్వరూపం

-మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా రూ.1,332 కోట్లతో యాత్రికుల కోసం వసతి సముదాయాలు నిర్మించనున్నారు. నాలుగు బ్లాకుల్లో 2,700 గదులు అందుబాటులోకి రానుండగా, రోజుకు 15 వేల మందికి పైగా భక్తులు బస చేసే వీలుంటుంది.

రూ.160 కోట్లతో నిర్మించే నూతన అన్నప్రసాద కేంద్రంలో ఒకేసారి 6 వేల మంది భక్తులు భోజనం చేయవచ్చు. వీటితో పాటు రూ.486 కోట్లతో నాలుగు పిలిగ్రిమ్ ఎమినిటీస్ కాంప్లెక్స్‌లు నిర్మిస్తారు. వీటిలో ఒకేసారి 16 వేల మంది భక్తులు విశ్రాంతి తీసుకోవచ్చు. రూ.311 కోట్లతో 4,500 వాహనాలు నిలిపేలా బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయం, రూ.90 కోట్లతో 30 బస్ బేలతో కూడిన ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్ కూడా ఈ టౌన్‌షిప్‌లో భాగంగా ఉండనున్నాయి.

### టీటీడీ ఉద్యోగుల సొంతింటి కల సాకారం

దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న టీటీడీ ఉద్యోగుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. 418 ఎకరాల విస్తీర్ణంలో 5,192 మంది టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలను కేటాయించే లేఅవుట్ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ లేఅవుట్‌లో అంతర్గత బీటీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పనకు రూ.230 కోట్లు వెచ్చించనున్నారు.

మాస్టర్ ప్లాన్ రహదారులతో మారనున్న రూపురేఖలు

తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు రూ.242 కోట్ల వ్యయంతో 9 మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణ పనులను కూడా సీఎం ప్రారంభించారు. ఈ రహదారుల నిర్మాణం పూర్తయితే నగరంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడనుంది. ప్రత్యేకించి తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి మూడు కొత్త మాస్టర్ ప్లాన్ రహదారులను నిర్మించనున్నారు. ఈ సమగ్ర ప్రాజెక్టుల ద్వారా తిరుపతిని ఆధ్యాత్మిక రాజధానిగా మాత్రమే కాకుండా, అత్యుత్తమ మౌలిక వసతులున్న నగరంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై సోషల్ మీడియా విభాగానికి సజ్జల దిశానిర్దేశం



తాడేపల్లి : సోషల్ మీడియా విభాగం కేవలం పోస్టులు పెట్టే వ్యవస్థ కాదు.. పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే శక్తిగా మారాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ సోషల్ మీడియా విభాగం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు దొడ్డా అంజిరెడ్డి, లీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన రెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. “గ్రామస్థాయి వరకు నెట్‌వర్క్‌ను విస్తరించి, లోకల్ కంటెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఎన్నికల్లో ప్రతి ఘటనను విజువల్ ఎవిడెన్స్‌గా రికార్డు చేయాలి. సోషల్ మీడియా పోస్టుల్లో భాష హుందాగా, విషయం బలంగా ఉండాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సోషల్ మీడియా విభాగం అత్యంత కీలకంగా వ్యవహరించాలి. కంటెంట్ క్రియేట్ చేయడం ఒక్కటే కాదు, పార్టీ నుంచి వచ్చే మెసేజ్‌లను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. సోషల్ మీడియా పార్టీ వ్యవస్థకు శరీరంలో రక్త ప్రసరణలాంటిది. ప్రజా భిప్రాయాన్ని చేరుకోవడంలో, పార్టీ వాదనను ప్రజల ముందు ఉంచడంలో దాని పాత్ర అత్యంత కీలకం. సోషల్ మీడియా విభాగం అన్ని అనుబంధ విభాగాలతో అనుసంధానమై పనిచేయాలి. గ్రామం, మండలం, నియోజకవర్గం వారీగా నెట్‌వర్క్ పెంచాలి.లోకల్ కంటెంట్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి” అని పిలుపునిచ్చారు.

# కుప్పం మున్సిపల్ చైర్మన్ రేసులో కన్నన్ పేరు!

●11వ క్లస్టర్ ఇన్‌చార్జ్‌కు అవకాశం కల్పించాలని మద్దతుదారుల విజ్ఞప్తి




**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:** కుప్పం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చైర్మన్ పదవిపై టీడీపీ నాయకుడు, కొత్తపేటకు చెందిన 11వ క్లస్టర్ ఇన్‌చార్జ్ కె.కన్నన్ ఆశలు పెట్టుకున్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. చైర్మన్ పదవిని ఎస్సీ జనరల్ కేటగిరీకి కేటాయించినట్లు సమాచారం వెలువడటంతో, పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కన్నన్‌కు అవకాశం కల్పించాలని ఆయన మద్దతుదారులు కోరుతున్నారు.పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, వివిధ వర్గాల ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తున్న నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు అభిప్రాయపడుతున్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకత్వం అవసరమని పేర్కొంటున్నారు. అయితే, చైర్మన్ పదవికి సంబంధించిన రిజర్వేషన్, అభ్యర్థి ఎంపికపై పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయమే కీలకం కానుంది. ఈ నేపథ్యంలో కన్నన్‌కు అవకాశం దక్కుతుందా అన్న అంశంపై స్థానిక టీడీపీ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది.

# దళితుల శ్మశాన వాటిక భూమి ఆక్రమణ?

●చెట్లు, దిబ్బలు తొలగించి పొలంలో కలిపేశారని గ్రామస్తుల ఆవేదన



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 12:** శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని చియ్యవరం గ్రామంలో దళితుల శ్మశాన వాటిక భూమి ఆక్రమణకు గురైందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సర్వే నంబర్లు 127, 128లో ఉన్న సుమారు 1.50 ఎకరాల భూమిని గ్రామంలోని 60 దళిత కుటుంబాలు తరతరాలుగా శ్మశాన వాటికగా వినియోగిస్తున్నాయని తెలిపారు.శ్మశాన వాటిక భూమిని ఆనుకుని ఉన్న ఓ రైతు క్రమంగా ఆక్రమణకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఈ క్రమంలో సోమవారం శ్మశాన స్థలంలోని చెట్లు, దిబ్బలను తొలగించి భూమిని చదును చేసి తన పొలంలో కలిపేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరతరాలుగా శ్మశాన వాటికగా వినియోగిస్తున్న భూమిని ఆక్రమిస్తే తమకు అంత్యక్రియలు నిర్వహించేందుకు స్థలం లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి శ్మశాన వాటిక భూమిని పరిశీలించి, ఆక్రమణ జరిగితే తొలగించి భూమిని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై వివరణ కోసం తొట్టంబేడు తహశీల్దార్ భారతిని ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆమె స్పందించలేదు.

# పలమనేరులో అభివృద్ధి పనులకు శ్రీకారం

●రూ.14.86 కోట్లతో ఎస్టీపీ ప్లాంట్..

●రూ.17 కోట్లతో తాగునీటి పనులు ప్రారంభం



**పలమనేరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:** పలమనేరు పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా మెరుగుదలే లక్ష్యంగా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ఎన్. అమర్‌నాథరెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం భూమి పూజ చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 నిధులతో రూ.14.86 కోట్ల వ్యయంతో 8.7 ఎంఎల్డీ సామర్థ్యంతో నిర్మించనున్న మురుగునీటి శుద్ధి కేంద్రానికి (ఎస్టీపీ), అమృత్ 2.0 పథకం కింద రూ.17 కోట్లతో చేపట్టనున్న నీటి సరఫరా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఎమ్మెల్యే పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి డీఎంఎఫ్, సీఎస్ఆర్ నిధులతో సీసీ, బీటీ రోడ్లు, స్వాగత ఆర్చ్ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. గడ్దూరు కాలనీ, రాధా బంగ్లా, జవిలివీధి, గంటావూరు వినాయక నగర్, శనీశ్వరస్వామి ఆలయ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. చరణ్ డాబా వద్ద రూ.24 లక్షల సీఎస్ఆర్ నిధులతో స్వాగత ఆర్చ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

## భూ ఆక్రమణపై

# ఆర్డీవోకు ఫిర్యాదు

## గ్రీవెన్స్ డేలో వినతిపత్రం అందజేత



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 12:** శ్రీకాళహస్తి తమ కుటుంబానికి చెందిన భూమిని ఇతరులు ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ తొట్టంబేడు మండలం బోనుపల్లి గ్రామానికి చెందిన అర్ధమాల వెంకటాద్రి సోమవారం గ్రీవెన్స్ డేలో ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటాద్రి మాట్లాడుతూ సర్వే నంబరు 193/1లో ఉన్న 1.50 ఎకరాల ప్రభుత్వ భూమి తమ కుటుంబానికి తరతరాలుగా వస్తోందని తెలిపారు. ప్రస్తుతం ఆ భూమి ఇతరుల ఆక్రమణకు గురైందని, సంబంధిత అధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రంపై స్పందించిన ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి గ్రామంలో సభ నిర్వహించి సమస్యను పరిశీ

# పూడి గిరిజనులకు న్యాయం చేయాలి

●భూములు స్వాధీనం చేయకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేపడతాం




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, అక్టోబర్ 12:** శ్రీకాళహస్తి పూర్వీకుల నుంచి వారసత్వంగా సాగు చేసుకుంటున్న భూములను తమకు స్వాధీనం చేసి, పూడి గిరిజనులకు న్యాయం చేయాలని ఏపీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి హరినాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏకలవ్య ఎరుకుల సంక్షేమ సంఘం, ఏపీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పూడి గిరిజనులు సోమవారం తొట్టంబేడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలకు హరినాథ్ ముఖ్య అతిథిగా హాజరై మద్దతు తెలిపారు. కేవీపీఎస్ నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా హరినాథ్ మాట్లాడుతూ పూడి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 143 నుంచి 150 వరకు ఉన్న 2.79 ఎకరాల భూములను గిరిజనులు తమ పూర్వీకుల కాలం నుంచి సాగు చేసుకుంటున్నారని తెలిపారు. అయితే గ్రామానికి చెందిన కొందరు అగ్రకులస్తులు ఆ భూముల్లోకి గిరిజనులను వెళ్లనీయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎదిరిస్తే దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయం ఎదుటరిలే నిరాహార దీక్షలు చేపట్టగా, స్పందించిన ఆర్డీవో గిరిజనులకు భూములు స్వాధీనం చేయాలని తొట్టంబేడు తహశీల్దార్‌ను ఆదేశించినట్లు గుర్తుచేశారు. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు భూములను స్వాధీనం చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గిరిజనులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హరినాథ్ హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: కలెక్టర్

●పీజీఆర్ఎస్‌లో 277 వినతుల స్వీకరణ.. భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:** ప్రజా సమస్యలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్‌లో జిల్లా వ్యాప్తంగా 277వినతులను స్వీకరించా రు.వీటిలో 234 రెవెన్యూ,భూ సమస్యల కు సంబంధించినవి కాగా, మరో 43 ఇతర శాఖలకు చెందినవి. అర్జీల పరిష్కారంలో అలసత్వంవహించకుండా నాణ్యతతో కూడిన పరిష్కారాలు చూపాలని కలెక్టర్ సూచించారు. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూ సరిహద్దు వివాదాలు, రికార్డుల్లో తప్పులు, విస్తీర్ణ వ్యత్యాసాలకు సంబంధించిన ఫిర్యాదులను ప్రాధాన్యంతో పరిష్కరించాలని స్పష్టం చేశారు. 1100 టోల్‌ఫ్రీ సేవ ద్వారా అందే ఫిర్యాదులపై కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని, అర్జీదారులతో నేరుగా మాట్లాడిన తర్వాతే నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకటేష్, చిత్తూరు, పలమనేరు ఆర్డీవోలు శ్రీనివాసుల నాయుడు, భవాని, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కామాక్షీదేవిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

## వికోటలో వైభవంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



**వికోట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:** వికోట దుర్గానగర్‌లో వెలసిన దుర్గామాత ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజు సోమవారం అమ్మవారు కామాక్షీదేవి అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించగా, సాయంత్రం అర్చకులు కామాక్షీదేవి అవతార విశిష్టతను వివరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఊంజల్ సేవలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రఘుపతి నాయుడు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శివకు పి4 కార్యక్రమం ద్వారా రూ.40 వేల ఆర్థిక సాయం

●కుప్పం 22వ వార్డులో లబ్ధిదారుడికి సహాయం అందజేత



**కుప్పం, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డుకు చెందిన శివకు పి4 కార్యక్రమం ద్వారా రూ.40 వేల విలువైన ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అదానీ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ సోము, బిల్డింగ్ సొసైటీ బ్యాంక్ వైస్ చైర్మన్ కె.ఎస్. గిరిధర్ బాబు, యూనిట్ ఇన్‌చార్జ్ నాగార్జున, కౌన్సిలర్ సురేష్ పాల్గొ న్నారు. పేద కుటుంబాలకు అండగా నిలిచే పి4 కార్యక్రమం పట్ల వారు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

## షూటింగ్‌బాల్ ఫైనల్లో

# చిత్తూరు జట్టు జయకేతనం!

●వైజాగ్‌పై విజయం.. జిల్లా క్రీడాకారుల ప్రతిభకు ప్రశంసలు



**గుడుపల్లి, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అక్టోబర్ 12:** షూటింగ్‌బాల్ పోటీల ఫైనల్‌లో చిత్తూరు జిల్లా జట్టు సత్తా చాటింది. గుంటూరు జిల్లా తాడికొండలోని బీఎస్ఎస్‌బీ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పోటీల్లో వైజాగ్ జట్టుతో తలపడిన చిత్తూరు జట్టు విజయం సాధించి విజేతగా నిలిచింది. ఈ విజయంపై కుప్పం నియోజకవర్గం గుడుపల్లి మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ), గుడుపల్లి కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పీఈటీ స్వాతి, వేణు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా జట్టు విజయంతో క్రీడాభిమానుల్లో హర్షం వ్యక్తమైంది.

## జనసేన ఎన్నికల సమన్వయ

# కమిటీలో చక్రపాణికి చోటు

## కుప్పం నియోజకవర్గ కమిటీ సభ్యుడిగా నియామకం




**కుప్పం,చిత్తూరు ఎక్స్‌ప్రెస్,అక్టోబర్ 12:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జనసేన పార్టీ ఏర్పాటు చేసిన కుప్పం నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీలో సభ్యుడిగా ఎం. చక్రపాణి నియమితులయ్యారు. క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరించి పార్లమెంట్ సమన్వయ కమిటీకి అందించేందుకు ఈ కమిటీలను ఏర్పాటు చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తనకు ఈ బాధ్యత అప్పగించిన జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు చక్రపాణి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

# కోర్టు కేసులకు త్వరిత పరిష్కారం...

●మధ్యవర్తిత్వంతో సయోధ్య! ●చిత్తూరు జిల్లాలో 388 కేసులు మధ్యవర్తిత్వానికి రిఫర్..

●డీఎల్ఎస్ఏ కార్యదర్శి భారతి

**చిత్తూరు, చిత్తూరు ఎక్స్‌ప్రెస్,అక్టోబర్ 12:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను పరస్పర అంగీకారంతో పరిష్కరించేందుకు నేషనల్ మీడియేషన్ క్యాంపెయిన్ 3.0 కింద విస్తృత చర్యలు చేపట్టినట్లు డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి భారతి తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ప్రచార కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. 2026 ఆగస్టు 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు జిల్లాలో 1,439 కేసులను గుర్తించి, 388 కేసులను మధ్యవర్తిత్వానికి పంపినట్లు తెలిపారు. వైవాహిక, కుటుంబ, ఆస్తి వివాదాలు, చెక్ బౌన్స్, రుణ వసూళ్లు, రాజీకి వీలున్న ఇతర కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. న్యాయాధికారులు, న్యాయవాదులు, మధ్యవర్తులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రజల్లోనూ ప్రచారం చేపట్టినట్లు వివరించారు. మధ్యవర్తిత్వం ద్వారా ఇరుపక్షాలు స్వచ్ఛందంగా చర్చించుకుని వివాదాలకు సామరస్యపూర్వక పరిష్కారం పొందవచ్చని భారతి తెలిపారు. అర్హత కలిగిన కేసుల్లో ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మరిన్ని వివరాల కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

దక్షిణ అండమాన్ సముద్రంలో ఏర్పడిన ఉపరి తల ఆవర్తనం రానున్న రోజుల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ వ్యవస్థ దక్షిణ బంగాళాఖాతం మీదుగా తమిళనాడు, శ్రీలంక తీరం వైపు కదులుతున్నందున దక్షిణ భారతదేశ వ్యాప్తంగా వర్షాలు ఊపందుకోనున్నాయి. దీని ప్రభావంతో ముఖ్యంగా అక్టోబర్ 14 నుంచి కోస్తాంధ్ర, తమిళనాడు తీర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది. అక్టోబర్ 15న కూడా తీరం వెంబడి వర్షాలు కొనసాగుతాయని తెలుస్తోంది. అక్టోబర్ 16 నుంచి 19 మధ్య ఈ వర్షాలు క్రమంగా లోతట్టు ప్రాంతాలకు విస్తరించనున్నాయి. తమిళనాడులోని అంతర్గత ప్రాంతాలు, కేరళ, రాయలసీమ, దక్షిణ కర్ణాటక, కర్ణాటక తీర ప్రాంతాల్లోనూ వర్షాలు కురుస్తాయి. కొన్ని చోట్ల పిడుగులు, బలమైన ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉంది. తక్కువ సమయంలో తీవ్రమైన వర్షపాతం నమోదయ్యే ప్రాంతాల్లో అక్కడక్కడా ఆకస్మిక వరదలు సంభవించే అవకాశాన్ని కొట్టిపారేయలేమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల ఉపసంహరణ చివరి దశలో ఉన్నందున, బంగాళాఖాతంలో ఏర్పడుతున్న ఈ వాతావరణ వ్యవస్థ ఈశాన్య రుతుపవనాల ఆగమనానికి దోహదపడొచ్చని భావిస్తున్నారు. అక్టోబర్ 15 నుంచి 20 మధ్య కాలంలో ఈశాన్య రుతుపవనాలు దక్షిణ భారతదేశంలోకి ప్రవేశించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడనున్నాయి. ప్రస్తుత అంచనాల ప్రకారం ఈ అల్పపీడనం తుపానుగా మారే అవకాశం లేనప్పటికీ, గణనీయమైన వర్షపాతాన్ని ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## జ్ఞానేశ్ ఇష్యూలో

# కాక్రోచ్‌లకు కాంగ్రెస్ షాక్

కాక్రోచ్ జనతా పార్టీ నుంచి కాంగ్రెస్‌ను కాపాడుకునేందుకు రాహుల్ వేస్తున్న ఎత్తుగడలు ప్రస్తుతానికి తిరుగులేని ఫలితాలనిస్తున్నాయి. నీట్ పేపర్ లీకేజీ ఉద్యమం సందర్భంగా జంతర్ మంతర్ వద్ద బైఠాయించి, ఏకంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు కారణమైన కాక్రోచ్ జనతా పార్టీ విపక్ష స్పేస్‌లో అప్పట్లో భారీ మైలేజీని కొల్లగొట్టింది. విద్యార్థి, యువజన ఉద్యమాలను తమ ఖాతాలో వేసుకుంటూ ఆ పార్టీ సృష్టించిన ప్రభంజనం కాంగ్రెస్ ఉనికికే సవాలుగా నిలిచింది. సరిగ్గా అదే అనుభవాన్ని దృష్టిలో పెట్టుకున్న హస్తం పార్టీ అగ్రనాయకత్వం.. కేంద్ర ఎన్నికల సంఘం వివాదంలో ఆ తప్పు మళ్లీ జరగకూడదని పక్కా వ్యూహంతో బరిలోకి దిగింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను టార్గెట్ చేస్తూ కాక్రోచ్‌లు మొదలుపెట్టిన నిరసన స్వరాన్ని కాంగ్రెస్ తెలివిగా తన అధీనంలోకి తీసుకుంది.ప్రస్తుతం జాతీయ మీడియాలోనూ, సోషల్ మీడియా ట్రెండ్స్‌లోనూ కేవలం రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల గురించే చర్చ సాగుతోంది. ఆకాశవాణి భవన్ ఆవరణలో 9 గంటల పాటు చెట్టు కింద బైఠాయించడం, జంతర్ మంతర్ వద్ద ప్రియాంక గాంధీ నడిరోడ్డుపై పడుకుని నిరసన తెలపడం, రాహుల్ గాంధీ ఎఫ్ఐఆర్‌లు నా మెడల్స్ అంటూ దూకుడుగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం వంటి పరిణామాలు కాక్రోచ్ పార్టీ పిలుపునిచ్చిన ఆందోళనలను పూర్తిగా నీరుగార్చాయి. కేవలం నిరసనలకే పరిమితం కాకుండా.. రోజూ ఏపీలోని పార్లమెంట్ సభ్యుల నుంచి మొదలుకొని అగ్రనేతల వరకు ఎవరు ఎప్పుడు రోడ్డెక్కాలి, ఎక్కడ డిటెన్షన్ కావాలనే పక్కా డైలీ షెడ్యూల్‌ను కాంగ్రెస్ ముందే సిద్ధం చేసుకుని నడిపిస్తోంది. ఫలితంగా, ఉద్యమ పార్టీగా పేరున్న కాక్రోచ్‌ల నిరసనలకు మీడియాలో కనీస ప్రాధాన్యత కూడా దక్కని పరిస్థితి తలెత్తింది. ధర్మేంద్ర ప్రధాన్ వ్యవహారంలో ఆ ఘనత మొత్తం కాక్రోచ్‌ల ఖాతాలోకి వెళ్లిపోవడంతో చేతులు కాలిన కాంగ్రెస్.. జ్ఞానేశ్ కుమార్ ఇష్యూలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. ఒకవేళ భవిష్యత్తులో రాజకీయ ఒత్తిళ్ల కారణంగా సీఈసీ రాజీనామా చేయడమో లేక కేంద్రం దిగిరా వడమో జరిగితే.. ఆ విజయం కేవలం కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి పోరాటం వల్లే సాధ్యమైందనే నేరేటివ్‌ను ప్రజల్లో బలంగా నాటడమే రాహుల్ టీమ్ అసలు లక్ష్యం. సీఈసీ అంశంపై తాము రోడ్లపైకి వచ్చి అరెస్టులు కావడం ద్వారా.. కాక్రోచ్ పార్టీని కేవలం అండర్‌గ్రౌండ్ కార్యకర్తల స్థాయికే పరిమితం చేసి, తామే అసలైన ప్రజాస్వామ్య పోరాట శక్తులమని దేశానికి చాటడంలో కాంగ్రెస్ వ్యూహం ముందడుగు వేసింది.ఈ ఆధిపత్య పోరులో కాక్రోచ్‌లు అంత సులభంగా వెనక్కి తగ్గేలా కనిపించడం లేదు. అక్టోబర్ 10న జంతర్ మంతర్‌ను భారీ ఎత్తున ముట్టడిస్తామని వారు ఇప్పటికే గడువు విధించి, తమ శ్రేణులను ఢిల్లీకి తరలించే సన్నాహాల్లో ఉన్నారు. కానీ, ఆ ముట్టడి రోజున కూడా కాంగ్రెస్ ఊరికే కూర్చునే అవకాశం కనిపించడం లేదు. అప్పటికే పార్లమెంట్ సభ్యులు, కూటమి సీనియర్ నేతలతో కలిసి మరింత పెద్దఎత్తున ప్రత్యక్ష నిరసనలను హోరెత్తించి, కాక్రోచ్‌ల కార్యక్రమాన్ని పూర్తిగా హైజాక్ చేయడానికి కాంగ్రెస్ గ్రౌండ్‌వర్క్ సిద్ధం చేస్తోంది. బీజేపీతో నేరుగా తలపడటంతో పాటు.. విపక్ష స్థానాన్ని ఆక్రమించాలనుకుంటున్న కాక్రోచ్‌లను వెనక్కి నెట్టి, తనే ఏకైక ప్రత్యామ్నాయ శక్తి అని నిరూపించుకోవడమే కాంగ్రెస్ అసలు రాజకీయ పోరాటంగా మారిం జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ ఢిల్లీ ముట్టడికి పిలుపునిచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కేతో పాటు ముఖ్య నేతలు సౌరభ్ దాస్, అశుతోష్ రాంకాలను కోర్టు విడుదల చేసింది. శనివారం విమానం దిగగానే విమానాశ్రయం నుంచే వారిని ముందస్తుగా కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, ఆదివారం ఉదయం ఢిల్లీ క్యాంట్ మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టారు. ఏడాది పాటు దేశంలో ఎలాంటి శాంతిభద్రతల విఘాతానికి లేదా శాంతిభంగానికి పాల్పడకూడదనే కఠిన షరతుపై రూ.50,000 ముందస్తు బెయిల్ బాండ్‌తో కోర్టు వారికి ఉపశమనం కల్పించింది.ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు

Edited Printed Published & Owned by K.L.Krishnam Raju. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh.
Published at Vijay Publications, 19/86-1, Jaya prakash Road, Kuppam, Chittoor District, Andhra pradesh. EDITOR K L KRISHNAM RAJU, RNI. NO. APTEL/2023/86143, Cell : 9440815774